క్లుప్తంగా...

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు చరిత్రాత్మకం



మంత్రి ఈశ్వర్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు

ఉస్మానియా యూనివర్సిటీ: రాజధాని నగరం నడిబొడ్డున డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చరిత్రాత్మకమని ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల లింగస్వామి పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ నివాసంలో కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. మంత్రిని కలిసిన వారిలో సురేష్, శంకర్, రాహుల్, సైదులు, ప్రవీణ్, నవీన్, చేతన్, మౌర్య ఉన్నారు.

దళితరత్న అవార్డు ప్రదానం



రసూల్‌పురా: దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బలింగ్ నర్సింగ్‌రావు ఆదివారం రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా దళితరత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. దళితరత్న అవార్డు రావడం ఆనందంగా ఉందని తనపై మరింత బాధ్యత పెరిగిందని దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

బియ్యం బస్తాల అందజేత



బియ్యం బస్తాలను అందజేసిన అసోసియేషన్ సభ్యులు

సనత్‌నగర్: జెక్‌కాలనీ రోడ్డు నెంబర్–1లోని ఎస్వీఎస్ఎస్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. కాలనీలో విధులు నిర్వర్తిస్తూ రోడ్లను పరిశుభ్రంగా ఉంచుతూ అందరి ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించడం మనందరి బాధ్యతగా భావించాలని అసోసియేషన్ కార్యవర్గ తెలిపింది. గతంలో అసోసియేషన్ తరుపున విభిన్న సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ఆ కార్యక్రమాల పరంపరలో పారిశుద్ధ్య కార్మికులకు బియ్యం బస్తాలను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయక్, వెంకట్, విజయ్ కలిమిచెర్ల, సుభాష్ రెడ్డి, రాజారెడ్డి, వెంకట్ సోమ, సుధాకర్‌రెడ్డి, శశికళ, కిరణ్, డీఎస్‌రావు పాల్గొన్నారు.

మోడల్‌కాలనీకి ఉత్తమ ఉద్యాన నిర్వహణ అవార్డు

సనత్‌నగర్: ఉద్యాన నిర్వహణలో గ్రేటర్ హైదరాబాద్‌లోనే మోడల్‌కాలనీ బృందావనం పార్కు మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ మేరకు పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన గార్డెన్ ఫెస్టివల్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యక్షుడు జేఎస్‌టీ శాయి, ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబు, కోశాధికారి శశికాంత్ అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ కాలనీ బృందావనం పార్కుకు మొదటి స్థానం దక్కడం తమకెంతో ఆనందంగా ఉందని ఇదే స్ఫూర్తితో పార్కు నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి



బండ చంద్రారెడ్డిని సన్మానిస్తున్న కాలనీవాసులు

లాలాపేట: శ్రీపురి కాలనీలో నెలకొన్న సమస్యలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని బీజేపీ నాయకులు బండ చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన తార్నాక డివిజన్ లాలాపేట శ్రీపురి కాలనీ సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. స్థానికంగా ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. అనంతరం సంక్షేమ సంఘం నాయకులు చంద్రారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమలలో శివరామరెడ్డి, వీరభద్రరావు,వెంకటస్వామి, రఘు,యాదగిరి, రాము పాల్గొన్నారు.

ఆటాడుకుందాం రండి!

- వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు అంతా సిద్ధం
- సనత్‌నగర్, అమీర్‌పేట డివిజన్లలో అన్ని రకాల క్రీడల్లో శిక్షణ
- ఈ నెల 25 నుంచి మే 31 వరకు..



సనత్‌నగర్: మరికొన్ని రోజుల్లో వేసవి సెలవుల జోష్ మొదలుకానుంది. ప్రస్తుతం పరీక్షల నేపథ్యంలో పుస్తకాలతో కుస్తీపట్టే చిన్నారి లోకం మరో వారం రోజుల్లో ఆటలతో అదరగొట్టేలా క్రీడా మైదానాలు సిద్ధమవుతున్నాయి. ప్రతిఏటా లాగే ఈ సారి కూడా జీహెచ్ఎంసీ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణకు కసరత్తు మొదలైంది. వేసవి క్రీడా శిక్షణ సామగ్రి సైతం ఇప్పటికే ఆయా డివిజన్లకు చేరుకున్నాయి. సనత్‌నగర్, అమీర్‌పేట డివిజన్లలో అతిపెద్ద క్రీడా సాధాలతో పాటు మైదానాలకు కొదువ లేదు. గ్రేటర్‌లో ఎక్కడా లేని విధంగా అన్ని రకాల ఇండోర్, ఔట్ డోర్ గేమ్స్‌లో ఆయా చోట్ల శిక్షణ కొనసాగుతుంటుంది. సాధారణంగానే నిరంతర శిక్షణ ఉంటుంది. అయితే వేసవి సెలవుల దృష్ట్యా వాటి స్థానంలో ఈ నెల 25 నుంచి మే 31 వరకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఎప్పటిలాగానే అమీర్‌పేట్ జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్, సనత్‌నగర్ లేబర్ వెల్ఫేర్ గ్రౌండ్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లతో పాటు వివిధ క్రీడా ప్రాంగణాలు వేసవి శిక్షణ శిబిరాలకు వేదిక కానున్నాయి. క్రికెట్, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, స్కేటింగ్, షటిల్, జిమ్, బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్, హాకీ, యోగా, చెస్, కరాటే ఇలా వివిధ క్రీడాంశాల్లో జీహెచ్ఎంసీ తరుపున శిక్షణ ఇచ్చేందుకు కోచ్‌లు సిద్ధమయ్యారు.

5 నుంచి 16 ఏళ్ల వారు అర్హులు..

వేసవి శిక్షణ శిబిరాల ద్వారా కొనసాగే ఆటల్లో శిక్షణ పొందేందుకు 5 నుంచి 16 ఏళ్ల వయస్సున్న వారు అర్హులుగా నిర్ణయించారు. ఆసక్తిగల బాలబాలికలు ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని జీహెచ్ఎంసీ క్రీడా విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి తెలిపారు. వేసవి శిబిరాల్లో అన్ని క్రీడల్లో శిక్షణ పొందేందుకు రూ.10 ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవచ్చని స్కేటింగ్, క్రికెట్‌లో మాత్రం రూ.50 చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేసవి శిక్షణ శిబిరాలకు హాజరయ్యే బాలబాలికలు www.ghmc.in/sports వెబ్‌సైట్‌లో ఫీజు చెల్లించవచ్చు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు వేసవి శిక్షణ శిబిరాలు కొనసాగుతాయి.

వేదిక: జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్, అమీర్‌పేట్ డీకేరోడ్డు

స్కేటింగ్
ఫీజు: రూ.50
కోచ్: పవన్‌కుమార్
ఫోన్: 98665 13604

బాక్సింగ్
ఫీజు: రూ.10
కోచ్: ప్రకాశ్
ఫోన్:93907 65412

జిమ్
ఫీజు: రూ.200
కోచ్: విక్రమ్
ఫోన్: 91772 85745

బ్యాడ్మింటన్
ఫీజు: రూ.50
కోచ్: సురేష్
ఫోన్:99498 14362

కరాటే
ఫీజు: రూ.10
కోచ్: బాబు
ఫోన్: 96181 33057

జిమ్నాస్టిక్
ఫీజు: రూ.50
కోచ్: మహేష్
ఫోన్: 90002 77716

యోగా
ఫీజు: రూ.50
కోచ్: మనోజ్
ఫోన్: 99639 78509

వేదిక: సనత్‌నగర్ లేబర్ వెల్ఫేర్ గ్రౌండ్

హ్యాండ్‌బాల్
ఫీజు: రూ.10
కోచ్: ఇమ్రాన్‌ఖాన్
ఫోన్ : 91772 39786

వాలీబాల్
ఫీజు: రూ.10
కోచ్: చిన్ని, పెద్ది
ఫోన్ :99599 51499

క్రికెట్
ఫీజు: రూ.100
కోచ్: రాజ్‌కిరణ్
ఫోన్: 97041 59549

వేదిక: అమీర్‌పేట్ క్రీడా మైదానం

హాకీ
ఫీజు: రూ.10
కోచ్: దర్శన్‌సింగ్
ఫోన్: 98497 21703

వేదిక: సనత్‌నగర్ ఎస్ఆర్‌టీకాలనీ ఇమ్మానుయేల్ చర్చి సమీపంలోని గ్రౌండ్

బాస్కెట్‌బాల్
ఫీజు: రూ.10
కోచ్: నయిముద్దీన్
ఫోన్: 98483 96922

బాహుబలి భోజనం తింటే రూ.లక్ష బహుమతి

అమీర్‌పేట: నాయుడు కుండ బిర్యానీ రెస్టారెంట్‌లో బాహుబలి థాలి భోజనం పూర్తిగా తినే వారికి రూ.1 లక్ష బహుమతిగా ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఎస్ఆర్‌నగర్ బీకేగూడ మున్సిపల్ వార్డు కార్యాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను ఆదివారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు.రూ.1999 చెల్లించి బాహుబలి భోజనం తీసుకుంటే అందులో ఉన్న ఆహార పదార్థాలన్నింటినీ 30 నిమిషాల్లో తిన్న వారికి రూ.లక్ష బహుమతి ఇస్తామని నిర్వాహకులు వర నాయుడు తెలిపారు.

స్విచ్ బైక్‌తో ప్రత్యేక అనుభూతి

రాంగోపాల్‌పేట్: హైదరాబాద్ ప్రజలు ఈవీ స్విచ్ బైక్‌తో ప్రత్యేక అనుభూతిని పొందుతారని స్విచ్ బైక్, స్విచ్ మోటోకార్ప్ వ్యవస్థాపకుడు, ఎండీ రాజ్‌కుమార్ పటేల్ అన్నారు. ఆదివారం ఎస్పీరోడ్‌లోని ఆనంద్ థియేటర్ ప్రాంతంలో ఎక్స్‌క్లూజివ్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ఎంవీ ఆటో మొబైల్స్ షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ అనుకూలమైన ఈవీ స్విచ్ బైక్‌లతో హైదరాబాద్‌ను స్విచ్ బైక్ ఎలక్ట్రిఫై చేస్తుందని ఈవీ పరిశ్రమలోని వివిధ రంగాలలోని బహుళ కంపెనీలకు మార్కెట్ తెరిచి ఉంచడం, ప్రజలు వాటిని ఆదరించడంతో హైదరాబాద్ ఈవీ మార్కెట్ ఎప్పటికప్పుడు విస్తరిస్తోందన్నారు. హైదరాబాద్ ఐటీ హబ్‌గా ఉండటంతో వినియోగదారులు ఎంచుకోవడానికి 300 కంటే ఎక్కువ చార్జింగ్ స్టేషన్లు, వివిధ రకాల బ్రాండ్‌లు అందుబాటులో ఉండటంతో వీటివైపు మొగ్గు చూపుతున్నారని రాబోయే రోజుల్లో విదేశాల్లో సైతం ఎక్స్ పీరియన్స్ షోరూమ్‌లను ఏర్పాటు చేసే ప్రయత్నాలు కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీ ఆటో మొబైల్స్‌కు చెందిన మహేష్, సాయి వినీత్, నాలం రోహిత్ పాల్గొన్నారు.

వృద్ధాప్యం శరీరానికే మనస్సుకు కాదు

మంత్రి తలసాని



సమావేశంలో మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్

అడ్డగుట్ట: మిగతా వారికి తామేమి తీసిపోమని, అన్ని రంగాల్లో రాణించగలమని సీనియర్ సిటిజన్స్ నిరూపిస్తున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్‌లోని ఆర్ఆర్‌సీ గ్రౌండ్‌లో హెల్దీ సినియర్ సిటిజన్స్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్‌లో మంత్రి పాల్గొని మాట్లాడారు. వృద్ధాప్యం శరీరానికే అని మనస్సుకు కాదన్నారు. 60–70 సంవత్సరాలు వచ్చాయంటే తామేమి చేయగలమనే ఆలోచనలో కొందరు ఉంటారని, కానీ.. 70, 80, 90 సంవత్సరాల వయసులో కూడా వివిధ క్రీడల్లో పాల్గొనేందుకు ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన వారిని చూస్తుంటే తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడంతో మీలోని ఉత్సాహం మరింత రెట్టింపు అవ్వడమే కాకుండా ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్‌ను ఏర్పాటు చేసిన రాఘవయ్య తదితరులను మంత్రి అభినందించారు. ప్రతి ఏడాది ఈ కార్యక్రమ నిర్వహణకు తన వంతుగా రూ.లక్ష అందిస్తానని మంత్రి ప్రకటించి నగదును నిర్వాహకులకు అందించారు. పోటీల్లో గెలుపొందిన వారికి మంత్రి మెడల్స్, సర్టిఫికెట్లను అందించారు. సనత్‌నగర్, అమీర్‌పేట్ ప్రాంతాల్లో ఉన్న సీనియర్ సిటిజన్స్ కూడా అసోసియేషన్‌గా ఏర్పడి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. మహారాష్ట్ర, కేరళ, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాలకు చెందిన సుమారు 200 మంది సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

నర్సింహరావుకు డాక్టరేట్



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ కోర్సులో ఎస్.నర్సింహరావుకు పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ లభించింది. సీబీఐటీ అధ్యాపకులు ప్రొ.చిన రాము పర్యవేక్షణలో డాటా ప్రొడక్షన్ ఆఫ్ లైనర్ అండ్ నాన్‌లైనర్ టైమ్ సిరీస్ డాటా యుసింగ్ ఎన్‌సింబల్ లర్నింగ్ అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. వరంగల్‌కు చెందిన నర్సింహరావు తెలంగాణ మహిళ యూనివర్సిటీలో కాంట్రాక్టు అధ్యాపకులుగా పని చేస్తున్నారు.

సొంత నిధులతో బోర్‌వెల్



బోర్‌వెల్ పనులు ప్రారంభిస్తున్న గజ్జెల నాగేశ్

కంటోన్మెంట్: నిధులు కోసం ఎదురు చూడకుండా చిన్నపాటి సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తున్నట్లు రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ తెలిపారు. నాలుగో వార్డు పికెట్ బాల హనుమాన్ దేవాలయంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆదివారం సొంత నిధులతో బోర్‌వెల్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్ మాట్లాడుతూ.. గతంలో ఐదో వార్డు పరిధిలోనూ సొంత నిధులతో బోరు వేయించినట్లు గుర్తు చేశారు. లక్ష్మీనగర్‌లోనూ వేయించిన బోర్‌వెల్‌కు త్వరలోనే మోటారు సదుపాయం కల్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వాల్మీకీనగర్‌లో స్థానిక గౌడ కులస్తులతో సమావేశమై బేవరేజెస్ కార్పొరేషన్ తరపున గౌడ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

మోదీని ఇంటికి పంపించేందుకు 'ప్రజల వద్దకు సీపీఐ'

సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా



పాదయాత్రలో పాల్గొన్న అజీజ్‌పాషా

అడ్డగుట్ట: బీజేపీ హటావో దేశ్‌కో బచావో అనే నినాదంతో ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అడ్డగుట్టలో సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి వాటిని ఇవ్వకపోగా జీఎస్టీ వంటి అనాలోచిత నిర్ణయాలతో అనేక కంపెనీలు మూతపడి కోట్లాది మంది ఉద్యోగాలు కోల్పోయారని అన్నారు. అచ్చేదిన్ అంటూ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్యులు బతికే పరిస్థితి లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ప్రశ్నించిన ప్రతిపక్షాలపై కేంద్ర దర్యాప్తు సంస్థల చేత దాడులు చేయిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని దేశాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలను ప్రమాదంలోకి నెడుతున్న బీజేపీ దాని అనుకూల శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో తాము చేస్తున్న పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ నరసింహ, సీపీఐ జిల్లా కార్యదర్శి చాయాదేవి, కార్యదర్శులు స్టాలిన్, కమతం యాదగిరి నాయకులు ఉమర్‌ఖాన్, బాబు, యాదగిరి, సోమయ్య, లతీఫ్, నాగరాజు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు ప్రాధాన్యం



రంజాన్ తోఫాలను అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

లాలాపేట: సీఎం కేసీఆర్ హయాంలో కులమతాల కతీతంగా అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నారని డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. తార్నాకలోని ఓల్డ్ డైయిరీ ఫాం జామా మజీద్ వద్ద ఆదివారం ఆమె ముస్లింలకు రంజాన్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. పేద, ధనిక తేడా లేకుండా ప్రజలందరూ పండుగలను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అన్ని మతాల వారికి కానుకలను అందజేయడంతో పాటు పండుగలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.

రంజాన్ తోఫాల పంపిణీ



గిఫ్ట్‌లను పంపిణీ చేస్తున్న మహేశ్వరిశ్రీహరి

సనత్‌నగర్: నిరుపేద ముస్లిం కుటుంబాలు రంజాన్ పర్వదినం సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రంజాన్ గిఫ్ట్ ప్యాక్‌లను పంపిణీ చేయడం జరుగుతుందని బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి అన్నారు. డివిజన్ పరిధిలో ఆదివారం జరిగిన రంజాన్ కానుకల పంపిణీలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ, చేయూత కార్యక్రమాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్‌ముదిరాజ్, అఖిల్ అహ్మద్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా



స్థానికులతో మాట్లాడుతున్న శ్రీ గణేష్

రసూల్‌పురా/కంటోన్మెంట్: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు బస్తీల్లో నెలకొన్న సమస్యలను కంటోన్మెంట్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ గణేష్ హామీ ఇచ్చారు. ఆదివారం రెండో వార్డు గన్‌బజార్, ఏడో వార్డు సెంట్రల్ బత్రి బస్తీల్లో ఆయన పర్యటిస్తూ స్థానికులతో మాట్లాడారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు తదితర సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా సెంట్రల్‌బత్రిలో తన సొంత నిధులతో ఆలయాల మరమ్మతులు చేపట్టనున్నట్లు చెప్పారు. మిగతా సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానన్నారు. గన్‌బజార్‌లో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పవర్‌బోర్‌వెల్ వేయాలని స్థానికులు కోరగా త్వరలోనే బోర్ వెల్ వేయిస్తానని శ్రీగణేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, మంజుల, పార్వతి, ఇస్మాయిల్, సంతోషి, సంధ్య, శ్యామ్, నాగరాజు, కృష్ణ, కిరణ్, డేవిడ్, కృష్ణవేణి పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి



మంత్రికి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

రాంగోపాల్‌పేట్: పోస్టల్ ఉద్యోగుల సమస్యల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి దేవుసిన్హ్ చౌహాన్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఆదివారం నగరానికి వచ్చిన ఆయనను అసోసియేషన్ తెలంగాణ సర్కిల్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు రవిశంకర్ అల్లూరి, గ్రూప్–సీ యూనియన్ అధ్యక్షులు వెంకటేష్ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కలిసి వివిధ సమస్యలను ఆయనకు విన్నవించారు. రాష్ట్రంలో నూతన జిల్లాలకు అనుగుణంగా పోస్టల్ డివిజన్‌లను ఏర్పాటు చేయాలని పోస్ట్‌మాన్ డెలివరీ ఉద్యోగులకు రూ.10 వేల మొబైల్ ఫోన్ అలవెన్స్ ఇవ్వాలని, పోస్టల్ అకౌంట్స్‌ను వికేంద్రీకరించాలని వినతిలో కోరారు. వినతి ఇచ్చిన వారిలో వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, అంజన్ కుమార్, తిరుపతి వెంకటేష్, రమేష్, శ్రీనివాస రావు, యాదగిరి ఉన్నారు.

తాగునీటి సరఫరా లేదంటూ నిరసన



నిరసన తెలుపుతున్న సత్యానగర్ వాసులు

లాలాపేట: తాగునీటి సరఫరా సక్రమంగా లేదంటూ ఆదివారం తార్నాక డివిజన్ లాలాపేట సత్యానగర్ వాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వేసవిలో రోజు విడిచి రోజు వచ్చే నల్లా నీళ్లు అవసరాలకు సరిపోవడం లేదని కొన్ని ఇళ్లకు అసలు నీళ్లే రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతం ఈ సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. ఆదివారం ఈ విషయమై జలమండలి అధికారులకు స్థానిక నాయకుడు కిరణ్‌కుమార్ గౌడ్ ఫోన్‌లో ఫిర్యాదు చేసినా సరైన స్పందన లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని అంతవరకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో పుల్లయ్య, రత్న,మల్లేష్ యాదవ్, సత్యానగర్ వాసులు పాల్గొన్నారు.

శ్వాసనాళంలో భారీ కణితి

బ్రాంకోస్కోపితో తొలగించిన కిమ్స్ వైద్యులు

రాంగోపాల్‌పేట్: శ్వాసనాళంలో భారీ కణితితో దగ్గు, ఆయాసంతో బాధపడుతున్న ఓ రోగికి శస్త్ర చికిత్స లేకుండా బ్రాంకోస్కోపితో కణితిని తొలగించి ప్రాణాపాయం నుంచి కాపాడారు సికింద్రాబాద్ కిమ్స్ వైద్యులు. డాక్టర్ శ్రీకాంత్ కిషన్ జువ్వా వివరాల ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి (58) శ్వాసనాళంలో 1.8 సెంటీమీటర్ల వెడల్పు, 2.5 సెంటీ మీటర్ల పొడువుతో 80 నుంచి 90 శాతం శ్వాసనాళాన్ని కణితి ఆక్రమించింది. గత మూడు నెలల నుంచి ఆయన దగ్గు, ఆయాసం, జ్వరంతో బాధపడుతున్నారు. కణితి పెరిగి పెద్దది కావడంతో ఆయాసం వస్తూ ఊపిరి అందని పరిస్థితి నెలకొంది. పలువురి సూచనల మేరకు కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. బ్రాంకోస్కోపి చేసిచూస్తే శ్వాసనాళంలో పెద్ద కణితి కనిపించింది. ఇలాంటి పెద్ద కణితులను శస్త్ర చికిత్స చేసి తొలగిస్తారు, కానీ ఇక్కడ మాత్రం వైద్యులు రిజిడ్ బ్రాంకోస్కోపి అనే పరికరం ద్వారా ఎండోస్కోపిక్ పద్ధతిలో కణితిని తొలగించారు. అయితే ఇలాంటి కణితులు కోటి మందిలో ఒకరికి వస్తాయని కణితి బయటకు తీశాక బయాప్సీకి పంపించగా అది బిసైట్ ట్యూమర్ అని తేలిందని డాక్టర్ శ్రీకాంత్ కిషన్ తెలిపారు.

సమస్య పరిష్కారానికే 'బస్తీనిద్ర'



బస్తీవాసులతో మాట్లాడుతున్న మన్నె క్రిశాంక్

కంటోన్మెంట్: సమస్యల పరిష్కారానికే బస్తీనిద్ర అని మన్నె క్రిశాంక్ అన్నారు. శనివారం రాత్రి ఒకటో వార్డు చిన్నతోకట్టా బస్తీలో స్థానికులతో కలిసి అక్కడే నిద్రించారు. ఆదివారం ఉదయం బస్తీ వాసులతో ప్రత్యేకంగా ముచ్చటించి సమస్యలపై చర్చించారు. స్వయం ఉపాధి రుణాలు కావాలని మహిళలు, పెన్షన్ కోసం వృద్ధులు, ఒంటరి మహిళలు, జీవో 58, 59 కింద ఇళ్ల పట్టాల కోసం పలువురు ఆయనకు విన్నవించారు. బస్తీకి చెందిన ఓ కుటుంబంలో విషాదం చోటు చేసుకుందని తెలుసుకున్న ఆయన తక్షణ సాయంగా రూ.10వేలు అందజేశారు. సమస్యలను వీలైనంత తొందరలో సంబంధిత మంత్రులు, అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అశోక్, యాదయ్య, వరదా రాణి, రామారావు, మోని, రఘు, సాయి, రాజు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి బోర్డు సహకారం



ఫుట్‌బాల్ ఆడి శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఈఓ మధుకర్ నాయక్

కంటోన్మెంట్: క్రీడాభివృద్ధి కోసం కంటోన్మెంట్ నుంచి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ అన్నారు. కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలోనే సమ్మర్ క్యాంపులు నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ వివిధ కారణాలతో సాధ్యం కాలేదన్నారు. అయితే కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక చొరవతో ఉచితంగానే స్పోర్ట్స్ క్యాంపు నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో మాస్టర్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఫిస్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రఘు చరణ్, స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ప్రభు కుమార్, రాఘవరెడ్డి, మోహన్ కుమార్, నాగేశ్వర్ రావ్, ప్రసాద్ రావు, దుర్గయ్య, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు జగదీష్, సత్యనారాయణ, జయరాజ్, మునిరాజ్, స్టాన్లీ, రవి కోచ్‌లు సుధీర్, సాయిబాబా యాదవ్, దాస్, పాల్గొన్నారు.

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

సనత్‌నగర్: టమాటా రూ.11, నల్లవంకాయ 18, పొడుగు వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 40, బజ్జీమిర్చి 37, క్యాప్సికమ్ 45, పచ్చకాకర 45, పందిరి బీర 45, క్యాబేజీ 13, క్యారెట్ 17, దొండ 18, గుండుబీన్స్ 65, గింజ చిక్కుడు 65, గోకరకాయ 45, కీర 19 దోసకాయ 23, బీట్‌రూట్ 15, ఉల్లిగడ్డ 12, ఆలుగడ్డ 19, చామగడ్డ 45, మొరంగడ్డ 15, కందగడ్డ 30, సొరకాయ 9, పొట్లకాయ 15, అరటికాయ 9, మునగకాయ 4–6, ముల్లంగి 3–5. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.